హబ్సిగూడలోని తన నివాసంలో వేదపండితుల ఆశీర్వాదం తీసుకుంటున్న బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కుటుంబసభ్యులు

రాగిడి లక్ష్మారెడ్డి సర్వమత ప్రార్థనలు

ఉప్పల్, ఏప్రిల్ 24 : బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ సందర్భంగా బుధవారం హబ్సిగూడలోని తన నివాసంలో కుటుంబసమేతంగా సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలు పూజలు, ప్రార్థనలతో రాగిడి లక్ష్మారెడ్డిని ఆశీర్వదించారు. అనంతరం ఆయన నామినేషన్‌కు తరలివెళ్లారు. చిలుకానగర్, నాచారం కార్పొరేటర్లు బన్నాల గీతాప్రవీణ్‌ముదిరాజ్, శాంతిసాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

బోడుప్పల్: మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో తరలిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- లోక్‌సభ ఎన్నికలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ధీమా
- బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్‌కు పెద్ద ఎత్తున తరలిన నేతలు, కార్యకర్తలు



చర్లపల్లి : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్‌కు ఏఎస్‌రావునగర్ డివిజన్ నాయకులతో తరలి వెళ్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, ఏప్రిల్ 24 : వచ్చే నెలలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్‌కు బుధవారం బీఆర్ఎస్ ఏఎస్‌రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి, చర్లపల్లి డివిజన్ సీనియర్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే బండారి భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ అందించేందుకు అన్ని డివిజన్లలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హాయంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించాలని నాయకులు, కార్యకర్తలకు ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఎస్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు బేతాల బాల్‌రాజు, సోమశేఖర్‌రెడ్డి, మణెమ్మ, శివకుమార్‌గౌడ్, కనకరాజుగౌడ్, రహీం, శిరీషారెడ్డి, అనిల్, మురిళిపంతులు, లక్ష్మినారాయణ, శోభారెడ్డి, గొలి శ్రీను, రాజుగౌడ్, చక్రపాణిగౌడ్, సురేశ్, యాకయ్య, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఘట్‌కేసర్ నుంచి కదిలిన గులాబీ శ్రేణులు

ఘట్‌కేసర్ : శామీర్‌పేట్‌లో బుధవారం బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ఘట్‌కేసర్ మండలంలోని గ్రామాలు, పోచారం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీల నుంచి బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో యువకులు బైక్‌లపై ర్యాలీగా, పోచారం నుంచి బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్‌రెడ్డి,చైర్మన్ బి.కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఘట్‌కేసర్ మండలాధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలారు.

ఘట్‌కేసర్: బైక్‌లపై ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ నుంచి బయల్దేరిన పోచారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

జవహర్‌నగర్ : అహ్మద్‌పాషా ఆధ్వర్యంలో నామినేషన్‌కు బయల్దేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు

చర్లపల్లి డివిజన్ నుంచి భారీగా తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

చర్లపల్లి : ఏఎస్‌రావునగర్ నుంచి నామినేషన్‌కు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కాప్రా : సుడుగు మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాప్రా నుంచి తరలివెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి..

- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



అల్వాల్ నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో రాగిడి నామినేషన్‌కు తరలివెళ్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్‌రెడ్డి, సబితాకిశోర్

మల్కాజిగిరి,ఏప్రిల్ 24: ప్రజా సంక్షేమం కోసం మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ సందర్భంగా మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి శామీర్‌పేట అంతాయిపల్లిలోని కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను తుంగలోకి తొక్కుతుందన్నారు. ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారని అన్నారు.

కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, మీనాఉపేందర్‌రెడ్డి, సునీతరాము యా దవ్, మురుగేశ్, మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, నాయకులు అంజయ్య, జేఏసీ వెంకన్న, పరశురాం రెడ్డి, అనిల్‌కిశోర్, రమేశ్, పరమేశ్, లడ్డు, నరేందర్‌రెడ్డి, జీకే హన్మంతరావు, అమీనుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం : ఎమ్మెల్యే

నేరేడ్‌మెట్ : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి వినాయకనగర్ నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త కష్టపడాలని పిలుపునిచ్చారు.

నేరేడ్‌మెట్ : మేకల రాముయాదవ్ ఆధ్వర్యంలో తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఉప్పల్: నాచారం నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాగిడి నామినేషన్‌కు తరలిన గులాబీ శ్రేణులు

పీర్జాదిగూడ : మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు బండారి రవిందర్ ఆధ్వర్యంలో రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్‌కు తరలిన గులాబీ నేతలు

బోడుప్పల్ : చెంగిచర్ల నుంచి డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్ ఆధ్వర్యంలో తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు రవిగౌడ్, నర్సింహారెడ్డి, తదితరులు

మల్లాపూర్ : వార్డు కార్యాలయం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో బయల్దేరి వెళ్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

ఉప్పల్ : రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ సభకు తరలివెళ్తున్న చిలుకానగర్ నేతలు

ఉరేసుకొని యువకుడి బలవన్మరణం

మేడ్చల్, ఏప్రిల్ 24 : ఉరేసుకొని యువకుడు బలవర్మణానికి పాల్పడిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మునీరాబాద్‌లో బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మునీరాబాద్ గ్రామానికి చెందిన శ్రీకాంత్(33) మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో ఇంట్లో నుంచి బయటకు వచ్చి గ్రామ పరిధిలో ఉన్న చెట్టుకు ఉరేసుకున్నారు. రాత్రి 10.30 గంటల ప్రాంతంలో స్థానికులు గుర్తించి పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడు శ్రీకాంత్‌కు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. భార్యాభర్తల మధ్య జరిగిన గొడవ కారణంగానే శ్రీకాంత్ బలవన్మరణానికి పాల్పడినట్టు సమాచారం.

ఆర్టీసీ కండక్టర్ కండ్లుకప్పి రూ. 10 వేలు అపహరణ

మేడ్చల్, ఏప్రిల్ 24 : మేడ్చల్ ఆర్టీసీ డిపో బస్ కండక్టర్ కండ్లుకప్పి గుర్తుతెలియని వ్యక్తులు బ్యాగు నుంచి రూ. 10వేల నగదును తస్కరించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మంగళవారం రాత్రి రామాయంపేట నుంచి సికింద్రాబాద్ వస్తున్న ఆర్టీసీ బస్సులో కండక్టర్ సాయికుమార్ విధులు నిర్వహించారు. మార్గమధ్యలో కండక్టర్ బ్యాగ్ చూసుకోగా అందులో తాను లెక్కించి పెట్టుకున్న రూ. 10 వేలు కన్పించలేదు. వెంటనే బస్సు నిలిపివేయించి ప్రయాణికులను తనిఖీ చేశారు. ఎవరి దగ్గరా సొమ్ము లభించకపోవడంతో కండక్టర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రావిర్యాల గిడ్డంగిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు

బడంగ్‌పేట, ఏప్రిల్ 24: మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో ఉన్న తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల గిడ్డంగిని రాష్ట్ర విజిలెన్స్ బృందంతో ఫౌర సరఫరాల ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ప్రతిష్టాత్మకంగా ఉండాలని ఫౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు మాచన రఘునందన్, పఠాన్, హైదర్ అలీఖాన్‌తో పాటు శశిధర్‌రాజ్ అన్నారు. గిడ్డంగిలో ఉన్న రికార్డులను పరిశీలించారు. సరుకుల వివరాలను తెలుసుకున్నారు. ప్రజా పంపిణీ ముగిసిన తర్వాత గిడ్డంగికి వచ్చే నిల్వలపై నిఘా ఉంటుందని పేర్కొన్నారు. గిడ్డంగిలో ఉన్న నిల్వలను పరిశీలించారు. రికార్డుల్లో తేడా రాకుండా ఉండాలని సూచించారు.

కేటీఆర్ సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

మేడ్చల్, ఏప్రిల్ 24 : బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ సందర్భంగా తూంకుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభకు మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. వైస్ చైర్మన్ ప్రభాకర్, నాయకులు ఎం. శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, బాలరాజు, బాలరాజు, పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు డాక్టర్ సంజీవగౌడ్, భానుచందర్, భాస్కర్‌రెడ్డి, నర్సింగరావు, సురేందర్‌గౌడ్, కృష్ణారెడ్డి, మల్లికార్జున్, రమేశ్ తదితరులు తరలివెళ్లారు. మేడ్చల్ నుంచి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నాయకులు మర్రి నర్సింహారెడ్డి, కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

మేడ్చల్ నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కేటీఆర్ సభలో పాల్గొన్న పార్టీ గుండ్లపోచంపల్లి నాయకులు

ఇంటర్‌లో మైనారిటీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

మల్కాజిగిరి, ఏప్రిల్ 24: మౌలాలిలోని సనత్‌నగర్ జీ1 తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ గర్ల్స్ జూనియర్ కళాశాల విద్యార్థినులు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ ఫస్టియర్‌లో 467/470 మార్కులతో ఇఫతున్నిసా బేగం రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంక్, బైపీసీలో లిస్సీ 433/440 మార్కులు సాధించింది. సెకండియర్ ఎంపీసీలో స్వప్నిక 978/1000 మార్కులు సాధించగా బైపీసీ గ్రూప్‌లో 971/1000 మార్కులతో ఝాన్సీ అత్యుత్తుమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ మాధవి తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ షర్మిల, లెక్చరర్లు సరళ దేవి, శివాని, స్వప్న, రజిని, హరిక, నవనీత, అస్మబేగం, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ మాధవి

బండ్లగూడ జీఎస్ఐలో భూవిజ్ఞాన శాస్త్రవేత్తలకు శిక్షణ

ఎల్బీనగర్ , ఏప్రిల్ 24: భూవిజ్ఞాన శాస్త్రవేత్తల జ్ఞానం, అధ్యయన సామర్థ్యం పెంచేందుకు శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (హైడ్రో) సభ్యుడు ఎంఏకేపీ సింగ్ అన్నారు. బండ్లగూడ జీఎస్ఐలో బుధవారం నాణ్యమైన నివేదికల తయారీ కోసం పంప్డ్ స్టోరేజీ హైడ్రో ప్రాజెక్ట్ సైట్లలో డీపీఆర్-స్టేజ్ బయోసైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్‌పై శిక్షణ ఏర్పాటు చేశారు.ఎంఏకేపీ సింగ్ పాల్గొని మాట్లాడుతూ.. నాణ్యమైన వివరణాత్మకమైన ప్రాజెక్ట్ తయారీతో పాటుగా డెవలపర్, కన్సల్టెంట్లు, భూవిజ్ఞాన శాస్త్రవేత్తల సార్థ్యాన్ని మెరుగుపర్చుతుందన్నారు. శిక్షణకు మొత్తం 46మంది శాస్త్రవేత్తలు హాజరయ్యారు. కార్యక్రమంలో జీఎస్ఐ శిక్షణ సంస్థ హెడ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మాధ్యుజోసెఫ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సాయి బల్ ఘోష్, పీఆర్వో మల్లేశ్ పాల్గొన్నారు.

పుట్‌పాత్‌లపై ఇసుక డంపింగ్.. పాదచారుల ఇక్కట్లు

- పుట్‌పాత్‌లు ధ్వంసం అవుతున్నా పట్టించుకోని మున్సిపల్ అధికారులు

ఉప్పల్, ఏప్రిల్ 24 : ఉప్పల్-రామంతాపూర్ ప్రధాన రహదారిపై ఇటీవల నిర్మించిన పుట్‌పాత్‌లు వాహనాల తాకిడితో శిథిలమవుతున్నాయి. వీటికి తోడు పుట్‌పాత్‌లు ఇసుక డంపింగ్ కేంద్రాలుగా మారుతున్నాయి. పాదచారులు నడిచివెళ్లేందుకు ఏర్పాటు చేసిన పుట్‌పాత్‌లు పాదచారులకు ఏమాత్రం ఉపయోగపడటం లేదు. వీటికితోడు పుట్‌పాత్‌లు వాహనాలు తగిలి శిథిలమవుతున్నాయి. వీటిపై అధికారులు దృష్టి సారించి, పుట్‌పాత్‌లను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ఇసుక లారీల యజమానులు ప్రధాన రహదారిపై ఇసుక డంప్ చేయవద్దని ఇటీవల మున్సిపల్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. అయినప్పటికీ కొందరు రోడ్డు పక్కన పుట్‌పాత్‌లపై ఇసుకను డంప్ చేస్తున్నారు. దీంతో పాదచారులకు ఇబ్బందిగా మార డంతోపాటు పుట్‌పాత్‌లు దెబ్బతింటున్నాయి. అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఉప్పల్-రామంతాపూర్ ప్రధాన రహదారి పుట్‌పాత్‌పై పోసిన ఇసుక కుప్పలు

నల్ల మల్లారెడ్డి కళాశాలలో పారిశ్రామిక సమావేశం

పారిశ్రామిక సమావేశంలో పాల్గొన్న వివిధ కంపెనీల ప్రతినిధులు

ఘట్‌కేసర్,ఏప్రిల్ 24 : ఘట్‌కేసర్ మండలం నారపల్లిలోని నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం పారిశ్రామిక సమావేశం నిర్వహించారు. కళాశాల అధ్యక్షుడు నల్ల మల్లారెడ్డి పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించడానికి క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదలతో ముందుకెళ్లాలని సూచించారు. వివిధ కంపెనీల వ్యవస్థాపకులు, హెచ్ఆర్‌లు, మేనేజర్లు హాజరయ్యారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దివ్య నల్ల, ప్రిన్సిపాల్ రమేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

రామంతాపూర్, ఏప్రిల్ 24 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాగ రవీందర్ బుధవారం 100 మంది కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ప్రభాకర్ ఆయనకు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ సిద్దాంతాలు నచ్చి మోదీని మరోసారి ప్రధాన మంత్రిని చేయాలనే సంకల్పంతో పార్టీలో చేరుతున్నారన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో బీజేపీ అభ్యర్థి విజయం ఖాయమన్నారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్‌రావు, నాయకులు దేవసాని బాలచందర్, బుర్ర రాజేశ్వర్, జగదీశ్, శ్రీనివాస్‌శర్మ, రేవు నర్సింహ, జగన్‌యాదవ్, బాలకృష్ణ, వెంకటేశ్వర్‌రావు, కుమారస్వామి, ఉపేందర్‌యాదవ్, నాగేశ్, లింగం, స్వర్ణషిండె, సురేశ్ పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యాపారి మృతి

కాచిగూడ : పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఓ వ్యాపారి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పుగూడలోని రహమత్ నగర్‌కు చెందిన వ్యాపారి సయ్యద్ అస్లమ్‌హుస్సేన్ బుధవారం టిఫిన్ చేయడానికి యాకత్‌పుర-ఉప్పుగూడ రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.